# కళాత్మక దర్శకుడు

# బి.యన్. రెడ్డి



డా॥ పాటిబండ్ల దక్షిణామూర్తి

# కళాత్మక దర్శకుడు బి.యన్. రెడ్డి



( 16.11.1908 - 8.11.1977 )

ఇది బి.ఎన్.రెడ్డి శతజయంతి సంవత్సరం

డా॥ పాటిబండ్ల దక్షిణామూర్తి

క్రియేటివ్ లింక్స్ పబ్లికేషన్స్

1-8-725/A/1, 103 C,

బాలాజీ భాగ్యనగర్ అపార్ట్‌మెంట్స్,

నల్లకుంట, హైదరాబాద్ - 500 044

ఫోన్స్ : 98480 65658, 98485 06964

**కళాత్మక దర్శకుడు బి.యన్. రెడ్డి**
**(Kalatmaka Darsakudu B.N.REDDI)**

**ద్వితీయ ముద్రణ :**
**నవంబర్ 2007**
బి.యన్. రెడ్డి శతజయంతి (1908-2008) సందర్భంగా

**వెల :**
రూ. **125/-**
**$ 10**

**రచయిత చిరునామా :**
డా॥ **పాటిబండ్ల దక్షిణామూర్తి** , ఎం.డి.
ఫిజిషియన్, గీతా నర్సింగ్ హోమ్, తెనాలి- 522201
ఫోన్ : (08644) 227006, 225775 (Resi)

**పుస్తక రూపకల్పన :**
**క్రియేటివ్ లింక్స్**
1-8-725/A/1, 103C, బాలాజి భాగ్యనగర్ అపార్ట్‌మెంట్స్,
నల్లకుంట, హైదరాబాద్-500044.
ఫోన్ : 98485 06964, 98480 65658.

**ఈ పుస్తకం ప్రతులకు :**
**విశాలాంధ్ర బుక్ హౌస్,** అబిడ్స్, హైదరాబాద్. ఫోన్ : 2474 4580 ; మరియు అన్ని శాఖలు
**నవయుగ బుక్ హౌస్,** క్లాక్ టవర్ ఎదురుగా, సుల్తాన్ బజార్, హైదరాబాద్. ఫోన్ : 2475 4688
**నవోదయ బుక్ హౌస్,** ఆర్యసమాజ్ మందిర్ ఎదురుగా, కాచిగూడ, హైదరాబాద్. ఫోన్ : 2465 2387
**తెలుగు బుక్ హౌస్,** ఆర్యసమాజ్ మందిర్ ఎదురుగా, కాచిగూడ, హైదరాబాద్.
**మయ్ బుక్స్,** ఎస్.బి.ఐ. కాలనీ, గాంధినగర్, హైదరాబాద్-80. ఫోన్ : 98480 29801
**క్రియేటివ్ లింక్స్ పబ్లికేషన్స్,** వెజిటబుల్ మార్కెట్ రోడ్, నల్లకుంట, హైదరాబాద్. ఫోన్స్ : 9848065658, 9848506964.
**సంగీత్ సాగర్ మ్యూజిక్ స్టోర్స్,** పారడైజ్ సర్కిల్, ఎం.జి. రోడ్, సికింద్రాబాద్. ఫోన్ : 2781 6186
**మూవీ టైమ్,** వెజిటబుల్ మార్కెట్ రోడ్, నల్లకుంట, హైదరాబాద్. ఫోన్ : 6662 5007

# మనవి

నా విద్యార్థి దశ నుండి బి.యన్. రెడ్డి గారి చిత్రాలను అభిమానంతో చూసేవాడిని. వారి చిత్రాలలో ఉత్తమ ఆశయాలను మహోన్నతమైన ప్రమాణాలను ఆస్వాదించి ప్రభావితులైన వేలాది మందిలో నేనొకడను. 1966 నుండి వారితో వ్యక్తి గత పరిచయం వృద్ధి చెందింది. కేంద్ర ప్రభుత్వం వారి "పద్మభూషణ్" బిరుదుతో సత్కరించిన సందర్భంలో, 1974లో 'తెనాలిలో ఫిలిం సొసైటీ' ఆధ్వర్యాన సన్మానించి అభినందన సంచిక వెలువరించాము. వారు కాలధర్మం చెంది దాదాపు మూడు దశాబ్దాలు అవుతున్నా, వారు నిర్దేశించిన నైతిక విలువలను, నేటికీ చలన చిత్ర పరిశ్రమ అందుకోలేకపోతున్నది.

బి.యన్. గారి జీవితాన్ని, ఆదర్శాలను నేటి తరానికి తెలపాలనే లక్ష్యంతో ఈ పస్తకం వ్రాశాను. పలు తావుల నుండి సమాచారం సేకరించి పొందుపరిచాను. తీరిక తక్కువగా దొరికే వైద్య వృత్తి లో ఉండటం వలన కొన్ని తప్పులు దొర్లి ఉండవచ్చు. విజ్ఞులు తెలియజేస్తే మరో ముద్రణలో సవరించుకొంటాను. బి.యన్. చిత్రాలను గురించి, ఆయన చేసిన సేవలను గురించి వ్రాసిన ఈ పుస్తకం సమగ్రం అని నేను భావించటంలేదు. కాని, ఇది; మున్ముందు మరింత పరిశోధన చేయటానికి స్ఫూర్తిని కలిగిస్తుందని ఆశిస్తున్నాను.

పుస్తకాన్ని చదివి తమ "ముందుమాట" వ్రాసిన అగ్రనటులు "నటసామ్రాట్", "పద్మభూషణ్" దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత అక్కినేని నాగేశ్వరరావు గారికి, "అభినందన" తెలిపిన ప్రముఖ కవి "పద్మభూషణ్" జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డా॥ సి.నారాయణరెడ్డి గారికి, ఈ పుస్తకానికి పరిచయం వ్రాయటమే గాక, ఓపికతో సవరణలు సూచించి అనేక సలహాలు ఇచ్చిన ప్రముఖ రచయిత భమిడిపాటి రామగోపాలం (భరాగో) గారికి, పద్య రూపంలో "అక్షర లక్షలు" అందించిన "సహజ కవి" మల్లెమాల సుందర రామిరెడ్డి గారికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

ఎంతో శ్రమించి, అరుదైన ఫోటోలను సేకరించి, ఈ పుస్తకాన్ని అపురూపంగా రూప కల్పన చేసిన మాటూరి సూర్యనారాయణ (సూరిబాబు), తాళ్ల శ్రీకాంత్ గార్లకు నా మనఃపూర్వక అభినందనలు.

బి.యన్. కుటుంబ వివరాలను కొంత వరకు తెలిపిన ప్రసిద్ధ సినీ, నాటక రచయిత కీ॥శే॥ డి.వి. నరసరాజు గారికి, నా శ్రద్ధాంజలి. బి.యన్ జీవిత విశేషాలను మరి కొన్నింటిని, బి.యన్ వ్రాసిన లేఖలను నాకందించిన రిటైర్డు ఉపాధ్యాయులు బి. శేషిరెడ్డి (కుంచనపల్లి, గుంటూరు జిల్లా) గారికి నా కృతజ్ఞతలు.

ప్రూఫులు దిద్దటంలో నాకు సహకరించిన రాష్ట్రపతి అవార్డు గ్రహీత "యోగాచార్య" షేక్ మొహిద్దీన్ బాచ్చా గారికి, పాటల సేకరణలోను, సంగీత విశేషాలను తెలియజేటంలోను తోడ్పడిన విజయవాడ లయోలా కళాశాల రిటైర్డ్ లెక్చరర్ ఏలేశ్వరపు రఘురామశర్మ గారికి, నేమాని సీతారామ్ (విజయవాడ) గారికి, పుస్తకాలను రచించటంలో నాకు స్ఫూర్తినిస్తున్న గ్రంథాలయోద్యమ ప్రముఖులు డా॥ వెలగా వెంకటప్పయ్య గారికి, ఇలాంటి రచనలను ప్రోత్సహిస్తున్న ప్రఖ్యాత సంగీత విమర్శకులు వి.ఏ.కె. రంగారావు గారికి, విషయసేకరణలో ఎంతో తోడ్పడిన ప్రముఖ జర్నలిస్ట్ వి.బాబూరావు గారికి, ప్రముఖ నటుడు, రచయిత రావి కొండలరావు గారికి, నా కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపకుండా ఉండలేను.

బి.యన్. శతజయంతి సంవత్సరం (2008) రాబోతున్న తరుణంలో బి.యన్. ఆదర్శాలకు అనుగుణంగా చలన చిత్ర పరిశ్రమ లోని వారు, ప్రేక్షకులు కూడా ఏ మాత్రం స్పందించినా, నా ఈ కృషి ఫలించినట్లే.

తెనాలి,<br>27.11.2006

**పాటిబండ్ల దక్షిణామూర్తి**<br>రచయిత

# ఎందరో మహానుభావులు

గత కొన్ని సంవత్సరాలుగా క్రియేటివ్ లింక్స్ ద్వారా ప్రచురితమైన పుస్తకాల ప్రచురణ సంస్థలకి, అలాగే ఈ రెండు సంవత్సరాలలో ప్రచురితమైన అక్కినేని వందనం అభివందనం- నేనూ నా దర్శకులు, సినారె సినీ హిట్స్, కన్యాశుల్కము, మహా మహిళ, సద్గురు శ్రీ త్యాగరాజ పంచరత్నాలు, నాటి 101 చిత్రాలు మొదలైన పుస్తకాల రూపకల్పనకు అవకాశమిచ్చిన ప్రచురణ సంస్థలకి పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. మహా రచయిత స్వర్గీయడి.వి. నరసరాజు గారి 'అదృష్టవంతుని ఆత్మకథ', 'తెర వెనుక కథలు' తన సినిమా అనుభవాలను, తన స్వీయచరిత్రను సమయం దొరికినప్పుడు మాకు తెలియ జేయటం, అవి గ్రంథస్థం కావటానికి రెండు సంవత్సరాలలో మాకు సన్నిహితులవటం, వారి నుంచి ఎన్నో మంచి విషయాలు తెలుసుకోవటం ఒక అదృష్టంగా భావిస్తున్నాము. వారికి, వారి కుటుంబ సభ్యులకి ఎప్పటికీ కృతజ్ఞులమే.

1937 సంవత్సరం జులై 24 - సుమారు ఏడు దశాబ్దాల క్రితం"గృహలక్ష్మి'' చిత్రం (షూటింగ్ ప్రారంభం) ద్వారా బి.యన్.రెడ్డి గారు తన ముప్పై ఏట సినీ రంగ ప్రవేశం చేశారు. ఒక్కసారి బి.యన్. చిత్రసీమకు ప్రవేశం ముందు విడుదలైన చిత్రాలను పరిశీలిస్తే... తొలి సాంఘిక చిత్రం "ప్రేమ విజయం'' (30.5.1936) 'ఇండియన్ ఆర్ట్ సినీటోన్' పతాకంపై కృత్తివెంటి నాగేశ్వరరావు దర్శకత్వంలో విడుదలయి, విజయవంతం కాలేదు. తర్వాత విడుదలయిన "బాలయోగిని'' (18.12.1937) మొదటగా తమిళంలో విడుదల చేసి, అదే కథను తెలుగులో అదే పేరుతో నిర్మించారు. అభూత కల్పనలతో, తెలుగు, తమిళ నటీనటులతో సినిమా నిర్మించటం కూడా విమర్శలకు కారణమైంది. ఇక విజయవంతమైన తొలి సాంఘిక చిత్రంగా "గృహలక్ష్మి'' (3.12.1937)ని చెప్పుకోవచ్చు. ఈ చిత్రం పౌరాణిక చిత్రాలను దాటి సాంఘిక చిత్రాలకు ఒక కొత్త పంథా ఏర్పడటానికి మార్గం ఏర్పరచింది. దీనిలో బి.యన్. భాగస్వామి. తదనంతరం వాహిని పతాకం ఏర్పడటం, "వందేమాతరం''(1.4.1939) చిత్రం విజయం - ఇవన్నీ పరిశీలిస్తే తెలుగు సినిమా పరిణామంలో బి.యన్.ది ఒక ప్రత్యేక పాత్ర అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఇంతటి విశిష్ట వ్యక్తి అయిన బి.యన్‌తో ప్రత్యక్ష పరిచయం వుండి, ఆయనకు అభిమాన పాత్రులైన డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి రచించిన ఈ పుస్తక ప్రచురణకు మాకు అవకాశం లభించటం మా అదృష్టంగాను, గౌరవంగానూ భావిస్తున్నాం. తెలుగు సినిమా దర్శకులలో ఇద్దరు ప్రముఖ వ్యక్తులయిన గూడవల్లి రామబ్రహ్మం, బి.యన్. గురించి నేటి పాఠకులకు పుస్తకాల రూపంలో అందజేయటం ఆయన ఉత్తమాభిరుచికి నిదర్శనం. తీరిక లేని వైద్య వృత్తిలో ఉంటూ కూడా ఎంతో శ్రమించి బి.యన్. గురించి ఈ తరం వారికి ఎన్నో విశేషాలు తెలియజేయటం వలన ఆయన ఎందరికో ఆదర్శప్రాయుడు కాగలరని భావిస్తున్నాము.

అట్లాగే అడిగినవెంటనే కాదనకుండా బి.యన్. చిత్రాలపై విశేషాలను, సినిమా కథలను విశిష్టమైన శైలిలో వ్రాసి ఇచ్చిన 'నవ్య' వారపత్రిక రచయిత బాబూరావు గారికి, అలాగే ఏది ఎంతవరకు ఉండవచ్చో తెలియజేస్తూ అవసరమైన సలహాలు, సూచనలను తెలియజేసిన భమిడిపాటి రామగోపాలం గారికి, 'యోగాచార్య' మొహిద్దీన్ బాచ్చాగారికి, జె.మధుసూదన శర్మగారికి, జయదేవ ప్రసాద్ (గార్ల)గారికి, డైరెక్టర్, స్టేట్ ఆర్కైవ్స్ మరియు సిబ్బందికి, మా మిత్రులు హెచ్. రమేష్‌బాబు, పొతకనూరి సురేష్, మాడిశెట్టి వేణుగోపాల్ లకు మా కృతజ్ఞతలు.

పుస్తకం ప్రచురణలో ఏమైనా దోషాలు ఉన్నట్లయితే మాకు తెలియ జేయగలరని మనవి చేసుకుంటూ గతంలో వలెనే మీ అభిమానాన్ని, సహకారాన్ని ; రాబోయే మా ప్రచురణలకు మనసారా అందిస్తారని ఆశిస్తూ ....

## అందరికీ మా వందనాలు

క్రియేటివ్ లింక్స్ పబ్లికేషన్స్

**A. Nageswara Rao**
MOVIE ARTISTE

**" A N N A P U R N A "**
Plot 255, Road No.18, Jubilee Hills,
Hyderabad - 500 033. A.P., India

# ముందుమాట



నేను పరిశ్రమలోకి వచ్చి నటిస్తున్న తొలిరోజుల్లో బి.ఎన్. రెడ్డిగారు గొప్ప దర్శకుడు అని చెప్పుకుంటూ వుండేవారు. 'గొప్ప దర్శకుడు, మంచి దర్శకుడు' అంటే అప్పట్లో నాకు తెలిసేది కాదుగాని, ఉన్నత భావాలతో ఉత్తమ సంస్కారంతో చిత్రాలు తీస్తారనీ, కళాత్మకమైన చిత్రాలు తియ్యడంలో ఘటికులనీ చెప్పుకునేవారు. దరిమిలా ఆయనతో ఏర్పడిన పరిచయం వల్ల ఆ భావాలేమిటో తెలుసుకోగలిగాను. చిత్రం ఎలా వుండాలో, రసస్ఫూర్తిని ఎలా కలిగించాలో ఆయన చెబుతూ వుండేవారు. కాజా వెంకట్రామయ్య గారికి, బి.ఎన్. గారికీ స్నేహం. ఆ కారణంగా వెంకట్రామయ్యగారు నా గురించి చెబుతూ "మావాడు నాకు బాగా కావలసినవాడు, మీలాంటివాళ్ళు పూనుకుని మంచి మార్గంలో పెట్టాలి" అని ఓసారి చెప్పడంతో నేను కూడా తరచుగా బి.ఎన్. గారిని కలుస్తూ వుండడంతో, మా పరిచయం అలా అధికమైంది. తర్వాత ఎంతో కాలానికి ఆయన దగ్గర "పూజాఫలం" చిత్రంలో నటించాను గాని, ఆయనతో నాకు తొలినుంచి మంచి మైత్రి వుండేది. వాహినీ స్టూడియో నిర్మిస్తున్న విధానం, ఆయన పథకాలూ తెలుసుకుంటూ వుండేవాణ్ణి. నన్నెంతో ఆదరంగా అభిమానంగా చూసేవారు బి.ఎన్. ఆయనకు నేను ఎంత దగ్గర వాడినయ్యానో చెప్పలేను! ఎన్నోసార్లు ఆయన నన్ను బీచికి తీసుకెళ్ళి ఎన్నో విషయాలు చెబుతూ వుండేవారు. దేవకీబోస్ చిత్రాలు, న్యూథియేటర్స్ వారి చిత్రాలు, బెంగాలి చిత్రాల ధోరణీ చెప్పేవారు. నాకు గల సందేహాలను అడిగి నివృత్తి చేసుకునేవాడిని. నేను చాలా మంచి నటుడినవుతానని ఎంతో ప్రఖ్యాతి తెచ్చుకుంటాననీ, ఆయన చాలా మందితో చెబుతూవుండేవారు. అటువంటి వారి ఆశీర్వచనాలు, దీవెనలూ నాకు లభించాయి. ఆనాటి ఆ ఉత్తమ వాతావరణం, ఉత్తమాభిరుచులు గల వ్యక్తులు, వారితో పరిచయాలు- అవే నాకు జీవిత పాఠాలు.

పాత్రలు, నటన, పాత్ర పోషణల గురించి బి.ఎన్. గారితో నేను చర్చిస్తూ వుండేవాడిని. భిన్న విభిన్న పాత్రలు - వాటి పోషణ ఎలా వుంటుందీ చెప్పేవారు. ఆయన చిన్నతనంలో చూసిన నాటకాలు, స్టేజి నటుల గురించీ వారి వారి నటనా విధానాల గురించీ చర్చించేవారు. అలాగే ఆంగ్ల చిత్రాల్లో 'క్లాసిక్స్' అనిపించుకున్న చిత్రాల గురించి చెప్పేవారు. అర్థమైనా కాకపోయినా వీలున్నప్పుడు ఆంగ్లచిత్రాలు చూస్తూ వుండమని ఆంగ్లభాష నేర్చుకోమనీ సలహా ఇచ్చేవారు. రోజూ ఉదయమే 'హిందూ' పత్రిక తెప్పించుకుని చదవమని చెప్పి అలవాటు చేసింది ఆయనే. తర్వాత నేను ట్యూటర్‌ని పెట్టుకోడానికీ, ఆంగ్లభాషలో మాట్లాడగలగడానికీ ఆయన ఆ విధంగా దోహదం చేసిన వారయ్యారు.

ఒక క్రమశిక్షణ, పద్ధతి, శ్రమ, భక్తి - ఇవన్నీ - చేసే ఏ కార్యంలోనైనా ఎలా వుండాలో, అలాగే చిత్ర నిర్మాణంలోనూ వుండాలి. ఏ పని చెయ్యడానికైనా, ఏదీ సాధించడానికైనా చిత్తశుద్ధి, భక్తి శ్రద్ధలూ అవసరం. దర్శకుడికిగాని, నటీనటులకు గాని తక్కిన టెక్నీషియన్లకిగాని క్రమశిక్షణ ఎంతో అవసరం. బి.యన్. "వందేమాతరం" తీస్తున్నప్పుడు, హీరో నాగయ్యగారు కాంచనమాలకు తాళికట్టే షాటుకి లైటింగ్ ఏర్పాటు చేస్తున్నప్పుడు, ఆయన తాళి పట్టుకుని, మెడలో కడుతున్నట్టుగా అలాగే వంగి ఎంతోసేపు నించోవలసి వచ్చిందట!

నేను నటించిన చిత్రాలు బి.ఎన్. చూసేవారు, విమర్శించేవారు, సలహాలు ఇచ్చేవారు. నాతో చిత్రం తియ్యాలని ఆయనకూ వుండేది; ఆయన దగ్గర నటించాలని నాకూ వుండేది. అయితే, ఆయన నిదానంగా ఆలోచిస్తారు. అన్నీ నచ్చాయనుకుంటేనే-చిత్రం ఆరంభిస్తారు. ఆ అవకాశం నాకు "పూజాఫలం" (1964) వరకూ లభించలేదు.

"పూజాఫలం"లో నాది గాలివాటుకి పోయే ఒక స్థితిమంతుడి పాత్ర. అతని జీవితంలో ముగ్గురు అమ్మాయిలు చేరతారు. ముగ్గురూ అతన్ని మూడు విధాలుగా మారుస్తారు. అతనికి సంగీతంమీద ప్రేమ. నిత్యం వాయులీనంమీద సాధన చేస్తూ, సంగీత జగతిలో విహరిస్తూ వుంటాడు. ఆ చిత్రం క్లైమాక్స్‌లో సంగీతమే చోటు చేసుకుంటుంది. భ్రమించిన అతని మతి సంగీతంతోనే తిరిగి యథాస్థానానికి వస్తుంది. చంచలమైపోయిన అతని మనసు, రాగం వినిపిస్తూంటే అలా అలా మామూలు స్థితికి చేరుకుంటుంది. ఆ మానసిక ఆందోళననీ, అతనిలో క్రమేణా వచ్చే ఆ మార్పునీ వ్యక్తపరచడం అదొక సాధన. ఆ సన్నివేశాన్ని అంత వివరంగానూ, సెంటిమెంటల్‌గానూ చిత్రీకరించారు బి.ఎన్. గారు.

నటించి చూపడం ఆయనకు తెలిసినా (ఆయన అంతకుముందు నాటకాల్లో పాత్రలు ధరించేవారు) అలా తానుగా చేసి చూపకుండా సన్నివేశం హత్తుకునేలాగా వివరించి, నటించమనేవారు. ఏది తీసినా, ఎలా తీసినా కళాత్మకంగా వుండాలని శ్రీ బి.ఎన్. సిద్ధాంతం. కళ, సంగీతం, ఛాయ అన్నీ సమపాళ్ళలో ప్రతిబింబించాలి. సినిమా దృశ్యకావ్యంలా కనిపించాలి. అదీ ఆయన ధ్యేయం. అందుకే ఆయన చిత్రాల్ని 'క్లాస్' చిత్రాలుగా పరిగణిస్తాం. ఆయన దర్శకత్వ ప్రతిభ చెప్పడానికి ఒక్క 'మల్లీశ్వరి' చిత్రం చాలు! దేశం అంతా మెచ్చుకోగలిగిన స్థాయిలో ఆయన ఆ చిత్రం తీశారు.

అందరూ కలిసికట్టుగా కూచుని, చర్చలు చేసి చిత్రాలు నిర్మించే కాలం అంతరించిపోయింది. ఆ విధానానికి అలవాటుపడిన బి.ఎన్. గారు చివరి రోజుల్లో చిత్రాలు నిర్మించలేకపోయారు. ఆయన్ని చూసి "ఎలా వున్నారు?" అని పలకరిస్తే "ఏదో పాత పేరు మీద ఇలా బతుకుతున్నాను (Just living with the old fame)" అనేవారు సరదాగా నవ్వుతూ. ఆయన దగ్గర నేర్చుకున్నది ఎంతో వున్నది. ఉన్నత భావాలు, అభిమానం గల ఆ మహనీయుడు లేరనే బాధ, ఆ లోపం ఎప్పుడూ వుంటూనే వుంటుంది!

డా॥ పాటిబండ్ల దక్షిణామూర్తి ఫిజిషియన్ గా ఉంటూ, సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాల పట్ల ఆసక్తి కలిగి ఉండటం అరుదైన విషయం. బి.యన్. రెడ్డి గారి జీవితాన్ని, ఆశయాలను ఈ తరానికి ఈ పుస్తకం ద్వారా తెలియచేస్తున్న డా॥ దక్షిణామూర్తి గారికి నా అభినందనలు.

**అక్కినేని నాగేశ్వరరావు**

*Jnanpith Awardee*
**Dr. C. Narayana Reddy** Ex. M.P.
M.A., Ph.d., D.Litt.
PRESIDENT
**Andhra Saraswatha Parishath**
Tilak Road, Hyderabad-500 001
Phone: (Off) 24753724

జ్ఞానపీఠ అవార్డు గ్రహీత
**డా॥ సి. నారాయణరెడ్డి** ఎక్స్ ఎం.పి.
ఎం.ఏ., పిహెచ్.డి., డి.లిట్
అధ్యక్షులు
**ఆంధ్ర సారస్వత పరిషత్తు**
తిలక్ రోడ్, హైదరాబాదు-500 001
ఫోన్ (ఆ) 24753724

# అభినందన



చలనచిత్ర సంబంధి వివిధ కళామూల్యాలను మేళవించుకుని ఉత్తమశ్రేణి చలన చిత్రాలు రూపొందించిన ప్రథమగణ్య దర్శక నిర్మాతలు మాన్యమిత్రులు కీ॥శే॥ డా॥ బి.యన్. గారు. కథ, సంభాషణలు, గీతాలు, సంగీతం, ఛాయాగ్రహణ దర్శకత్వం లాంటి వివిధ శాఖల్లో కళాత్మకతను పాటించిన బహుముఖ ప్రతిభావంతులు డా॥ బి.యన్. గారు.

తన చిత్రాలకు మూలకథ ఎవరిదైనా బి.యన్. గారే స్క్రీన్‌ప్లే (చిత్రకథ) రూపొందించుకునే వారు. సంభాషణల్లో పాటల్లోనూ, స్వర రచనలోనూ ఆయన చక్కని సూచనలు చేసేవారు.

నేను పాటల రచయితగా సినీరంగ ప్రవేశం చేసేముందే కవిగా నన్ను అభిమానించి బి.యన్ గారు నా 'కర్పూర వసంత రాయలు' కావ్య గానాన్ని మద్రాసు లోని విజయా గార్డెన్స్‌లో ఏర్పాటు చేశారు. నా కావ్య గానం విని స్పందించి ఆ కావ్యాన్ని సినిమాగా రూపొందించాలనే తమ ఆకాంక్షను నాకు తెలియ చేశారు. ఆది అంతటితోనె ఆగిపోయింది. "పూజాఫలం" చిత్రంలోన నాచేత కొన్ని పాటలు రాయించి కొంత సంతృప్తులయ్యారు.

బి.యన్. గారి హృదయం ఎంత కళాత్మకమో అంత మాననీయం. ఇటు జీవితంలోనూ అటు చలనచిత్ర రంగంలోనూ ఔచిత్యానికి పెద్ద పీఠం వేశారు. "మల్లీశ్వరి" వంటి కళాత్మక చిత్రాలు నిర్మించే ముందు "సుమంగళి", "వందేమాతరం" లాంటి చిత్రాలకు రూపకల్పన చేశారు. ఒక్కవాక్యంలో చెప్పాలంటే దాక్షిణాత్య చలన చిత్ర దర్శకుల్లో అగ్రేసర స్థానం వహించిన వారు డా॥ బి.యన్. రెడ్డి గారు.

వైద్య వృత్తితో పాటు కళా వృత్తిని తన జీవితంలో సమన్వయించుకున్న డా॥ పి. దక్షిణామూర్తి గారు బి.యన్. రెడ్డి గారిపైన వెలువరించిన ఈ గ్రంథం పరమ పఠనీయంగా రూపొందింది. గ్రంథం పేరు కూడా అర్థవంతంగా కుదిరింది. బి.యన్. అక్షరాలా 'కళాత్మక దర్శకుడే'. ఈ గ్రంథంలో దక్షిణామూర్తి గారు బి.యన్. రెడ్డి గారి జీవిత చరిత్రలోని, చలన చిత్ర జీవిత చరిత్రలోని ప్రధాన పార్శ్వాలను సమర్థంగా పొందుపరిచారు. బి.యన్. గారి ప్రాథమిక దశ నుండి పరిణత దశవరకున్న విశేషాలన్నిటిని ప్రామాణికంగా సమీక్షించారు. ఇది కేవలం బి.యన్. రెడ్డిగారి పైన రచించిన గ్రంథం మాత్రమే కాదు వారి సమకాలికులైన ఎందరెందరో ప్రముఖుల వ్యక్తిత్వ రేఖలను చిత్రించిన గ్రంథం.

నాకు ఆత్మీయులు, మాన్యులు డా॥ బి.యన్. రెడ్డి గారిపైన డా॥ పాటిబండ్ల దక్షిణామూర్తి గారు చక్కని ఈ గ్రంథాన్ని రచించినందుకు వారికి నా హార్దికాభినందన.

**డా॥ సి. నారాయణరెడ్డి**

**భమిడిపాటి రామగోపాలం, ఎం.ఏ.**
**కథా రచయిత, సినీ సంగీత ప్రేమి**
**కేంద్ర సాహిత్య అకాడెమీ (1991) అవార్డు విజేత**

# పరిచయం



కొన్ని అభిరుచుల ఏకీభావం ద్వారా కొందరు మిత్రులు ఏర్పడతారు. దక్షిణామూర్తి గారికీ, నాకూ మధ్య సామాన్య అభిరుచి - అలనాటి తెలుగు సినిమా. నాది పైపై పరిచయం మాత్రమే. పాత సినిమాలలోని పాటలు, కొన్ని మాటలు గుర్తుంచుకోగలిగిన అనుబంధం మాత్రమే. మంచి సినిమాలు చూసిన తరువాత ఆ 'మంచి' ని ఇతరులకు చెప్పడం అలవాటు. అంతే తప్ప, ఏదైనా సినిమా నా వంటివారు మెచ్చుకోవాలంటే అందుకోసం ఆ డైరెక్టరు ఎంత ఆలోచన చేసి ఉంటాడు, ఆ ఆలోచనలను సినిమా రూపానికి తేవడానికి గాను ఆయన ఎన్నుకున్న సహాధ్యాయులు ఎంత కష్టపడి ఉంటారు అనే దానిని నేనెన్నడూ పట్టించుకోలేదు.

దక్షిణామూర్తి గారు ఒక మహా పురుషుడిని ఆవిష్కరించడానికి గాను, ఎంత కష్టపడ్డారో ఈ పుస్తకం చదివేవారికి తెలుస్తుంది. "బి.ఎన్. రెడ్డి గారిని గురించి మోనోగ్రాఫ్ తయారు చెయ్యడమనేది మానస సరోవరంలో దిగి మంచి నీళ్లు త్రాగడం వంటిది. ఎంత త్రాగినా ఇంకా అంత రుచి ఉండిపోతుంది. జాతీయ స్థాయిలోగాని, రాష్ట్ర స్థాయిలోగాని, ప్రభుత్వాల తరఫున సినీరంగ చరిత్రలకు గాను ఏర్పడిన సంస్థలవారు ఎవరైనా పురమాయించారా ?'' అని అడిగాను. "లేదు. నాకు వ్యక్తిగతంగా ఆయనపట్ల కలిగిన పూజ్యభావం చేతనే ఈ పని తలపెట్టాను.'' అని అన్నారాయన.

పూజ్యభావం కలిగి ఉన్నవారు వేల సంఖ్యలో ఉంటారు. కాని, పుస్తకం వ్రాయడానికి సిద్ధం కావడం అరుదైన విషయం. బి.ఎన్.రెడ్డి గారిని గురించి పుస్తకం వ్రాసే సామర్థ్యం వున్నవారు సినిమా రంగంలో డజనుల సంఖ్యలో ఉంటారు. కాని, ఆ అదృష్టం సినిమారంగంలో అంతగా గాఢమైన అనుబంధం లేని డా॥ దక్షిణామూర్తి గారికే కలగడం చెప్పుకోతగిన సంగతి.

"అందరూ చూస్తారు. కాని, కవి మాత్రమే దానిని వర్ణించి చెప్పి, చూడని వారికి చూసినంత అనుభవాన్ని కలుగజేస్తాడు.'' ఈ స్ఫూర్తికి నిదర్శనంగా వచ్చింది ఈ పుస్తకం. బి.ఎన్.రెడ్డి గారు తన చిత్రాలలో నటించడానికి ఎవరిని ఎన్నిక చేసుకున్నారు, మాటలూ, పాటలూ వ్రాయడానికి ఎవరిని, సంగీతం చేయడానికి ఎవరిని, అనే జాబితాలను తయారు చేయడం, ఏ జూనియర్ సినిమా జర్నలిస్టు అయినా చేయగలిగే పనే.

దక్షిణామూర్తి గారు తాను సినిమా జర్నలిస్టు కాకపోయినా, అలా జాబితాలు చెయ్యడంతో సరిపెట్టుకోక, ఎవరెవరిని ఎన్నిక చేసుకోవడంలో ఏయే సామంజస్యాలు ఉన్నాయో గ్రహించి మనకు ఆప్యాయంగా తెలియజేశారు. ఎక్కడ ప్రతిభ ఉందో అక్కడికి నేత్రాల ద్వారా, చెవుల ద్వారా, శరీరం ద్వారా ప్రయాణం చేసి, ఆ ప్రతిభలను తనకు అనుష్ఠాన సాధ్యమైన సినిమా మీడియం ద్వారా ప్రజానీకానికి అందించిన ధన్యజీవి బి.ఎన్. రెడ్డి గారు.

సామాన్య ప్రేక్షకుడు తాను చూసే నాటకాలలో, సినిమాలలో (దృశ్యానికి వచ్చే) ఆనందానికి కంటే విషాదానికి ఎక్కువగా స్పందిస్తాడని గ్రీకు నాటక విశ్లేషకుడు అరిస్టాటిల్ నుండి నేటి వరకూ ఎందరో మహానుభావులు చెబుతూనే వచ్చారు. అది "సుమంగళి'' (1940) లో పార్వతి (మాలతి) ఆత్మహత్య సంఘటన కావచ్చు, "దేవత'' (1941) లో

లక్ష్మి (కుమారి) నిస్సహాయంగా ఊరు విడిచి వెళ్ళిపోయే ఘటన కావచ్చు, "స్వర్గసీమ" (1945) లో కళ్యాణి (జయమ్మ) కథాంతంలో తటస్థపడిన భర్త మూర్తి (నాగయ్య) ని క్షమించి తిరిగి తన జీవితంలోకి ఆహ్వానించడం కావచ్చు, "బంగారు పాప" (1955) లో పాప (కృష్ణకుమారి), సుకుమార్ (జగ్గయ్య) పరిస్థితుల తిరగలిలో పడి నలగడం కావచ్చు, "రంగులరాట్నం" (1962) లో సీతమ్మ (అంజలీ దేవి) విభిన్న జీవన మార్గాలలో పయనిస్తున్న కొడుకులిద్దరికీ మధ్య గిలగిలలాడడం కావచ్చు, ఏదైనాసరే, బి.ఎన్. రెడ్డి గారి విషాద ప్రసారం ఒక పక్క గుండెను పిండేస్తూనే, ఇంకోపక్క పారవశ్యాన్నీ, పాత్రలతో మమేకాన్నీ ప్రసాదిస్తూ, "తినగ తినగ వేము తీయనగును" స్థాయికి మనల్ని చేర్చుతుంది. ఆయనకు, కృష్ణశాస్త్రి, పద్మరాజు, నరసరాజు వంటి రచయితల సహాయం ఉంటే ఇంక ఆ తాదాత్మ్యానికి అంచులే ఉండవు.

సూర్యకుమారి, భానుమతి, టి.జి. కమలాదేవి, జమున, కృష్ణకుమారి, జానకి, రాజసులోచన, కన్నాంబ, సావిత్రి, ఎల్.విజయలక్ష్మి, అంజలీ దేవి, వాణిశ్రీ, విజయనిర్మల, గీతాంజలి, నాగయ్య, లింగమూర్తి, సి.హెచ్. నారాయణరావు, శివరావు, ఎన్టీఆర్, శ్రీవత్స, ఎస్.వి. రంగారావు, జగ్గయ్య, రామశర్మ, రామన్న పంతులు, అల్లు రామలింగయ్య, రేలంగి, గుమ్మడి, అక్కినేని, చంద్రమోహన్, రామ మోహన్, త్యాగరాజు, నాగరాజారావు, శోభన్‌బాబు, రావి కొండలరావు వంటి నటీ నటుల ప్రతిభను; సముద్రాల, రజనీకాంతరావు, కొసరాజు రాఘవయ్య చౌదరి, డి.వి. నరసరాజు, సి.నా.రె., దాశరథి, భుజంగరాయ శర్మ వంటి అనుభవజ్ఞులైన కవి రచయితల విద్వత్తును; కాచి వడపోసి ప్రదర్శించిన బి.ఎన్. రెడ్డి గారు తానే ఒక విద్వాంసుడుగా ప్రతిభామూర్తిగా తెలుగువారి హృదయాలలో స్థిరపడ్డారు.

రవీంద్రనాథ్ టాగూర్ తరువాత భారతదేశానికి ఒకానొక అంతర్జాతీయ బహుమతిని తెచ్చిన పద్మరాజు గారిని, "నానివాసమ్ము తొలుత గంధర్వలోక మధుర సుషమా సుధాగాన మంజువాటి..... దిగిరాను దిగిరాను దివి నుండి భువికి" అని భీష్మించుకున్న కృష్ణశాస్త్రి గారిని సినీరంగానికి పరిచయం చేసి, ఆధునిక కృష్ణదేవ రాయలుగా భాసిల్లారు బి.ఎన్. రెడ్డి గారు.

సినిమా మీడియం ద్వారా తాను వ్యాపారం చెయ్యకుండా జాగ్రత్త పడడమే కాక, తనతో పనిచేసిన వారెవ్వరూ కూడా సినిమా మీడియంను వ్యాపార సాధనంగా భావించుకోకుండా శ్రద్ధ తీసుకున్నారు. అట్టి మహనీయుడిని గురించి ఒక పుస్తకం వ్రాయాలనే తలంపు తెచ్చుకోవడమే దక్షిణామూర్తిగారి వైశిష్ట్యం.

దక్షిణామూర్తి గారు అనుభవజ్ఞులైన, కాకలు తీరిన రచయిత కాదు. 'ఇష్టం ఉంటే మార్గం ఉంటుంది' - అనే భావం ప్రేరణగా వారు వ్రాసిన ఈ పుస్తకంలో మనం బి.ఎన్. రెడ్డి గారి ప్రతిభను, పెద్దమనిషి తనాన్ని, సినీ ప్రేక్షక శ్రేయోభిలాషిని చూడగలిగే శైలి ఆయనకు ఒనకూడింది.

దక్షిణామూర్తి గారు కొంచెం శ్రమ చేసి కె.వి. రెడ్డి, పింగళి, గూడవల్లి రామబ్రహ్మం, కన్నాంబ వంటి మరుగున పడిన సినీ మాణిక్యాలను గురించి కూడా ఇలాంటి మోనోగ్రాఫ్‌లు వ్రాయాలని నా ఆకాంక్ష.

ఈ పుస్తకాన్ని ప్రచురణకు ముందే చదివే అవకాశం కలిగినందుకు నన్ను నేను అభినందించుకుంటున్నాను.


భరాగో

విశాఖపట్నం - 530 022

ఫోను - 0891-2535550

27-10-06

'సహజకవి'

**డా॥ మల్లెమాల**

**'శబ్దాలయ'**
ఎల్.వి. ప్రసాద్ మార్గ్, బంజారా హిల్స్,
హైదరాబాద్ - 500 034

# అక్షర లక్షలు



1. పుట్టుకతోడనే గుట్టు చప్పుడులేని
వినయమున్ వరముగా గానినవాడు !
తన భవిష్యత్తును తానెయుజ్జ్వలముగా
కోరి తీరిచి దిద్దుకొనిన వాడు !
పిలువకనేపల్కు ప్రేమానురాగముల్
గుండెలలో నింపుకొనినవాడు !
మానవత్వమునకు మారుపేరునుపేరు
కోరకనేతెచ్చుకొనినవాడు !
తుహినభూధర శిఖరాగ్రతుల్యుడయ్యు
గర్వమావంతయును మదిన్ గననివాడు !
ధరణి మెప్పందుకొన్న దిగ్దర్శకుండు
లేడు జరిజోడుభువి "బి.యన్. రెడ్డి" కెవడు ॥

2. కనుచూపుకందని కమనీయదృశ్యముల్
కనుమూసి యెన్నేనిగాంచగలడు !
ఉలిలేక, శిలలేక ఊహతో రమణీయ
శిల్పరాజముల సృష్టించగలడు !
నీలి మబ్బుల త్యాగనిరతికి పులకించి
శిరమెత్తి సెహబాసు జెప్పగలడు !
నెత్తురు ద్రావెడు కత్తిని సైతము
మంచివైపునకు మళ్ళించగలడు !
ఇన్ని ఘనతలు తనలోనయిమిడియున్న
సుంత ఆడంబరములేక సొంతలాభ
మునకు ప్రాధన్య మీయక జనహితమ్మె
సతముకాంక్షించు సత్కళావ్రతుడతండు ॥

3. అతని ఆశయమ్ములత్యున్నతమ్ములు
అతని అడుగుజాడలతులితములు
అతని నోటిమాటలాణిముత్యమ్ములు
అతని మరువదెప్పుదాంధ్రజగతి॥

4. జాలిగుండెలమేఘమాలకు - మల్లికి
మాటలు గలిపిన మంత్రవేత్త !
సర్వోన్నతమ్మైన స్వర్గసీమనువెండి
తెరపైకి దింపిన ధీయుతుండు !
పాలబుగ్గలబుల్లి బంగారుపాపకు
తానెతాతయినట్టిదర్శకమణి !
దిగ్దంతులలరవందేమాతరనినాద
మునకేతెమెత్తిన ఘనయశుండు !
రాజమకుటము, పూజాఫలము, సుమంగ
ళి, మొదలైన చిత్రములు నిర్మించి తెలుగు
వాని పనితనమేమిటో వసుధకెరుక
పరచినుతులందుకొనినట్టిప్రాజ్ఞుడతడు ॥

5. భారతధాత్రిగర్వపడు భంగికళాత్మక దృశ్యకావ్యముల్
తీరిచిదిద్ది లోకమున దివ్యయశస్సుగడించినాకమున్
జేరినపద్మభూషణునిచిత్తమునన్పలుమారులెంచి, నో
రారనుతించి, మ్రొక్కులిడి, అక్షరలక్షలుగ్రుమ్మరించెదన్ ॥

తేది॥ 7.11.2006 'సహజకవి' డా॥ మల్లెమాల

'వాస్తుశిల్పి' డా॥ బి.యన్. రెడ్డి M.S. (USA)
మాజీ పార్లమెంటు సభ్యులు

(Off): 3-6-67, 68, బి.యన్.రెడ్డి టవర్స్,
బషీర్‌బాగ్, హైదరాబాద్-500 029
ఫోన్ : 2322 5052, 2550 2765

# Ace Director B.N. REDDI


1977లో దర్శకుడు బి.యన్.రెడ్డి గారితో, 'వాస్తుశిల్పి' డా॥ బి.యన్. రెడ్డి

అది 1977 సంవత్సరం. "పెళ్ళి కాని పెళ్ళి" సినిమా విడుదల అయ్యింది. సినిమా వాల్ పోస్టర్లలో 'వాస్తుశిల్పి బి.యన్.రెడ్డి సమర్పించు' అని చూసి, కొందరికి ఆశ్చర్యం కలిగింది- "ఈ బి.యన్. ఎవరు? కళాత్మక దర్శకుడు బి.యన్., ఈ బి.యన్. ఒకరేనా?" అని. సినిమా రిలీజ్ అయ్యింది. ఆర్థికంగా విజయవంతం కాక పోయినా, ఆ సినిమాకి ఉత్తమ కథగా ఆ సంవత్సరం నంది అవార్డు వచ్చింది. ఆ తర్వాత డైరెక్టర్ బి.యన్.రెడ్డి గారిని హైదరాబాద్‌లో సన్మానించుకొనే అవకాశం నాకు దొరికింది. పై ఫోటో ఆ సందర్భంగా తీసినదే! ఇంతకూ ఆయన ప్రక్క వున్నది "పెళ్ళికాని పెళ్ళి" నిర్మాత. అంటే నేను, 'వాస్తుశిల్పి' బి.యన్.రెడ్డి. పూర్తి పేరు బద్దం నరసింహ రెడ్డి. అసలు వృత్తి వాస్తుశిల్పం (ఆర్కిటెక్చర్).

ఇహ ఈ సినిమా పూర్వాపరంలోకి వస్తే... రాజా రామదాస్ అని నా మిత్రుడు అమెరికా నుండి హైదరాబాద్ వచ్చి, ఆయన మిత్రుడు ఎ. ఆనందమోహన్‌తో కలిసి, మద్రాస్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో ట్రెయిన్ అయిన ఫస్ట్ బ్యాచ్ స్టూడెంట్స్‌ను తీసుకొని ఒక సినిమా మొదలు పెట్టారు. స్క్రిప్ట్ జంధ్యాలగారు సమకూర్చారు. కొంత సినిమా షూటింగ్ అయిన తర్వాత ఆర్థిక ఇబ్బందులు మొదలైనవి. ఆ పరిస్థితుల్లో ఆనందమోహన్ నా సహాయం అడగడం, ఆ తరువాత నేనే ఆ సినిమాకి నిర్మాతగా వ్యవహరించి, కథ, స్క్రిప్ట్‌లో బాగా మార్పులు చేసి పూర్తి చేయడం జరిగింది. సినిమా షూటింగ్ అంతా హైదరాబాద్‌లో మా గృహంలోనే జరిగింది. ఈ సినిమా రషెస్ నాగిరెడ్డి గారికి చూపించాము. సినిమా ఎడిటింగ్ కొంతభాగం వాహినీలో జరిగింది. ఈ సందర్భంగానే నాకు నాగిరెడ్డి గారితో సాన్నిహిత్యం ఏర్పడింది.

సినిమా నిర్మాణంలో కొన్ని ఇబ్బందులు పడ్డా, ఎన్.టి.రామారావు గారి సహకారం, ప్రోత్సాహంతో విడుదల చేయడం జరిగింది. విడుదల తర్వాత "నిర్మాత గాని నిర్మాత వాస్తుశిల్పి బి.యన్.రెడ్డి, స్టూడియోగాని స్టూడియోలో, 'పెళ్ళికాని పెళ్ళి' తీస్తే ఆయన పెళ్ళయిపోయింది" అని కొందరు చమత్కరించారట. సినిమా అపజయం నన్ను నిరుత్సాహపరచినా, బి.యన్.గారు, నాగిరెడ్డిగారు "మీ వృత్తిలో మీరు రాణిస్తున్నారు. ఈ చిత్ర రంగం విచిత్రమైనది. మీ వృత్తిలో మీరు కొనసాగితే ఏమైనా సాధించవచ్చు" అని చెప్పిన మహనీయులు వారు. ఏది ఏమైనా, ఈ చిత్రంద్వారా బి.యన్. అంతటి మహనీయుని పరిచయం కలగడం నా అదృష్టం. ఆయన చిత్రాలు "స్వర్గసీమ, మల్లీశ్వరి" ఎన్నటికీ మరువలేని కళాఖండాలు. ఆయన అమరులైపోయారు. ఆయన చిత్రాలు ఈ నాటికీ తెలుగుచలన చిత్రాల్లో నిర్మించబడిన గొప్ప సినిమాల్లో కొన్ని అని చెప్పుకోవడానికి నిజంగా నేనే కాదు, యావదాంధ్ర దేశం గర్వపడే విషయం.

ఈ గ్రంథ ప్రచురణ సందర్భంగా వారిని స్మరించుకోవడం ఒక మధురానుభూతిగా భావిస్తున్నాను. రచయిత డా॥ పాటిబండ్ల దక్షిణామూర్తి గారికి, క్రియేటివ్ లింక్స్ నిర్వాహకులకు నా హృదయపూర్వక అభినందనలు.

**26-12-2006**

'వాస్తు శిల్పి' డా॥ బి.యన్. రెడ్డి

# విషయసూచిక


1. జీవన రేఖలు ........................................ 15
2. బి.యన్. విశిష్టత – ప్రముఖుల అభిప్రాయాలు ........................................ 34
3. బి.యన్. చిత్రాల్లో కవులు, రచయితలు, సాహిత్యం ........................................ 42
4. బి.యన్. చిత్రాల్లో సంగీత దర్శకులు, సంగీతం ........................................ 54
5. బి.యన్. చిత్రాల్లో సాంకేతిక నైపుణ్యం ........................................ 61
6. బి.యన్. ఆశయాలు, ఆదర్శాలు, ప్రభావాలు ........................................ 65
7. బి.యన్. కు లభించిన అవార్డులు – గౌరవాలు ........................................ 74
8. బి.యన్. వ్యక్తిత్వం ........................................ 79
9. నేటి సమాజానికి బి.యన్. జీవిత సందేశం ........................................ 85
10. బి.యన్. 11 చిత్రాల కథాంశాలు, సమీక్షలు, విశేషాలు – వి. బాబూరావు ....... 91
11. అనుబంధం ........................................ 142


## అంకితం

బి.యన్. అభిమాన దర్శకులు :

**దేవకీ కుమార్ బోస్**

**వి. శాంతారామ్**

**సత్యజిత్ రాయ్ గార్ల**

దివ్య స్మృతికి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kalatmaka+Darsakudu+B+N+Reddy**

* * *